# శ్రీ గురు పీఠంలో యధావిధిగా నిత్య పూజా కార్యక్రమాలు

**శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్....**

**వుదయం, న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 1:**



శ్రీ గురు పీఠంలో కొలువుదీరిన దేవతామూర్తులు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయం. శిరిడి సాయిబాబా దేవాలయం. లో నిన్న జరిగిన హుండీల పగలగొట్టి డబ్బులు అపొరించిన సంగతి తెలిసిందే. శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ ప్రముఖ సంఘ సేవకులు పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ. శ్రీ గురు పీఠంలో నిన్న రోజున జరిగిన హుండీల లోనీ భక్తులు సమర్పించిన డబ్బులను అపొరించిన వార్తను చూసిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి భక్తులు మరియు శిరిడి సాయిబాబా భక్తులు ఎంతో ఆవేదనకు గుర్తై మాకు ఫోన్ చేసి వారి యొక్క ఆవేదనలు తెలిపారు. ఈ సంఘటన పట్ల గురు పీఠం ట్రస్ట్ సభ్యులు దేవాలయ వ్యవస్థాపకులు చైర్మన్గా ఎంతో చింతిస్తున్నాం. మా వల్ల ఏదైనా అపరాధము జరిగితే తెలిసి తెలియక చేసిన తప్పుగా భావించి మన్నించమని ఆ దత్తాత్రేయ మహాస్వామిని మరియు శిరిడి సాయిబాబాను భక్త మహాశయులందరినీ ప్రార్థిస్తున్నాం. ఆ గురువుల కృప వల్ల అతి త్వరలో మన రక్షక సిబ్బంది పోలీసు వారు నేరస్తుని పట్టుకుంటారని తిరిగి అపొరించిన డబ్బులు స్వాధీనం పరుచుకుంటారని ఆశిద్దాం. శ్రీ గురు పీఠంలో యధావిధిగా నిత్య పూజలు కార్యక్రమాలు జరుగుతున్నవి భక్త మహాశయులు ఇట్టి విశేష పూజలకు విచ్చేసి దేవతామూర్తుల ఆశీర్వాదాలు పొందగలరని ఆయన వివరించారు.



# రూ.50 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం

**సంగారెడ్డి, వుదయం :**

సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డులో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, కౌన్సిలర్ జలంధర్, నాయకులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# జూరాల జలదిగ్బంధం!



**పొంగిపొర్లుతున్న ప్రాజెక్టు**
**29 తూర్పుల గుండా ఉగ్రప్రవాహం.. శ్రీశైలం వైపు నీటి పరుగులు**

**గద్వాల ఆగస్టు 01 (వుదయం బ్యూరో)**

ఎగువన కురిసిన భారీ వర్షాలు కృష్ణానదిని జలప్రళయంగా మార్చేశాయి. వరద ఉధృతికి జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మ ఉగ్రతాండవం చేస్తోంది. శనివారం ఉదయానికి 1,52,400 క్యూసెక్కుల ఆకస్మిక వరద పోటెత్తడంతో జలాశయం నిండు కుండలా మారింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధికారులు ఒక్కసారిగా 29 గేట్లు ఎత్తివేశారు. స్పిల్‌వే ద్వారా 1,05,000 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి, కాలువల ద్వారా మరో 40,884 క్యూసెక్కులు విడుదల చేస్తూ.. మొత్తం 1,45,884 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 8.631 టీఎంసీలకు చేరుకుంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు, మత్స్యకారులు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది.

# నకిలీ డి ఏ పి విక్రయదారుడు అరెస్ట్

*** హుజూరాబాద్ పోలీసులకు పట్టుబడ్డ పోలరాజు**

**యాలాల ఆగస్టు 1 వుదయం ప్రతినిధి:-**

యాలాల మండలంలో నీ హాజీపూర్ గ్రామంలో నకిలీ డిపి విక్రయించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో గురువారం నకిలీ డిఎపి పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ డి ఏ పి ని పెద్దముల్ మండలానికి చెందిన పోలరాజు యాలాల మండలం తో పాటు వివిధ ప్రాంతాలలో నకిలీ డిఎపి విక్రయించినట్లు వ్యవసాయ అధికారులు, పోలీసులు గుర్తించారు. నకిలీ డి ఏ పి ని యాలాల వ్యవసాయ అధికారి శ్వేతారాణి రైతుల వద్ద నిలువ ఉంచిన 43 బస్తాలు స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. సంబంధిత వ్యక్తిపై యాలాల వ్యవసాయ అధికారి శ్వేతారాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు నకిలీ డిఏపి విక్రయించిన పోలరాజుపై వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లు సమాచారం. విషయాలు తెలుసుకున్న పోలరాజు పోలీసులకు చిక్కకుండా పారిపోయాడు. పోలీసులు సమాచారంతో నకిలీ డిఏపి విక్రయించిన పోలరాజును హుజురాబాద్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది.

# మిరుదొడ్డిలో భక్తి శోభతో శ్రీ మహంకాళి బోనాల వేడుకలు



**మిరుదొడ్డి, ఆగస్టు 1, వుదయం :**

ఆషాఢ మాసం సందర్భంగా మిరుదొడ్డి మండల కేంద్రం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకున్న మహిళలు తలపై బోనాలను మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు "అమ్మా తల్లీ" అంటూ నామస్మరణతో ఆలయ ప్రాంగణం దర్శనీయంగా మారింది. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా రెడ్డి



సంఘం నాయకులు మాట్లాడుతూ, మహంకాళి అమ్మవారి కృపతో మిరుదొడ్డి మండల ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాం. అమ్మ దయతో గ్రామంలో కరువు, కష్టాలు తొలగిపోవాలని కోరుకున్నాం అని తెలిపారు. బోనాల ఊరేగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆత్మీయుల బలగం - ఆనందాల నిలయం

**ఆత్మీయ బలగం పేరుతో వాట్సాప్ గ్రూప్**
**- ఆపదలో అండగా - సంతోషంలో నీడగా**
**- ప్రొపెసర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన స్నేహితులు**
**- నెలకోసారి ఆత్మీయ సమావేశాలు**
**- స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

**దౌల్తాబాద్ ఆగస్టు 01)వుదయం):**



ఆస్తుల కోసం అన్నదమ్ములనే హత్య చేస్తున్న కాలమిది. డబ్బు కోసం కన్న వాళ్ళని కడతేరుస్తున్న కఠినమైన మనుషులు ఉన్న తరుణమిది. ఆస్తుల కోసం ఆప్యాయతలు మరిచి తగువులాడుకుంటున్న మనుషులు ఉన్న సమాజం ఇది.

**సంతోషాల వేదిక :**

ఎవరి పనులలో వారు ప్రతి రోజు బిజీ బిజీగా గడుపుతున్న, వారంలో ఒకరోజు మా కోసం మేము కేటాయించుకోవడానికి , ఒత్తిడి నుండి సేదా తీరడానికి ఈ గ్రూపును వేదికగా ఉపయోగించుకుంటున్నాం. కేవలం ఒక సోషల్ మీడియా గ్రూపు ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకుని, మరి కొంతమందికి సహాయం అందించడానికి మా వంతు ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నాం. మొత్తంగా సంతోషాల వేడుకకు కేరాఫ్ అడ్రస్ మా ఆత్మీయుల బలగం వాట్సాప్ గ్రూప్.

తిరుపతి రెడ్డి, కానిస్టేబుల్, రాజగోపాల్ పేట

**నా విజయానికి వెన్నుముక :**

2024లో గురుకుల ఉపాధ్యాయునిగా ఎంపికయ్యాను. అప్పటికే పెళ్లి అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ బాధ్యతలు ఓవైపు, నిరుద్యోగం మరోవైపు బాధిస్తున్న ఉద్యోగ ప్రయత్నాల్లో మిత్రుల సహకారం మరువలేది. ఆత్మీయ బలగం గ్రూపు ద్వారా ఎంతో స్ఫూర్తి పొందాను. ఒక ఫన్నీ గ్రూపుగా మొదలుపెట్టిన ప్పటికీ ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి వేదికగా మారడం చాలా గొప్పగా అనిపిస్తుంది. ప్రొఫెసర్ హుస్సేన్ సార్ మార్గదర్శకత్వం, తిరుపతి రెడ్డి అన్న ప్రోత్సాహం, బాబన్న నరేష్ అన్నల సహకారం నా కల నెరవేర్చుకోవడానికి ఎంతగానో తోడ్పడింది. చెన్న రాజు, కవి, ఉపాధ్యాయుడు ప్రకృతితో కలిసి పయనం ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి మానసిక ప్రశాంతత కోల్పోతున్న తరుణం ఇది. అందుకే ఆత్మీయ బలగం దానికి భిన్నంగా ఏ వేడుకైన ప్రకృతి లో జరుపుకోవడం అనవాయితీగా ముందుకు సాగుతున్నాం. సమస్య ఏదైనా ఐక్యతగా ఎదుర్కొంటున్నాం.

**- పంజా రఘుపతి, డిగ్రీ లెక్చరర్,**

**ఆత్మీయతల చిరునామా :**

ఆత్మీయుల బలగం గ్రూపు ఆత్మీయతల చిరునామాగా కనిపిస్తుంది. ఎవరింట్లో ఈ చిన్న ఫంక్షన్ జరిగినా, ఎవరింట్లో ఈ ఆపద జరిగిన క్షణకాలంలో వాలిపోతాం. ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిడి ఎదురుకోవడానికి ఔషధంలా ఆత్మీయుల బలగం నాకు అండగా నిలుస్తుంది. భువనగిరి రాజు, గురుకుల ఉపాధ్యాయుడు భరత్ తేజ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్

**నిత్య స్ఫూర్తి ఆత్మీయుల బలగం :**

మనసులో నెగిటివ్ ఆలోచనలు ఎప్పుడు వచ్చినా ఆత్మీయుల బలగం ఏదో ఒక రకంగా భరోసా కల్పిస్తోంది. గ్రూపులో సభ్యున్ని కావడం, ప్రొఫెసర్ హుస్సేన్ సార్ లాంటి వారి సహకారం దొరకడం చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఇంత మంచి మిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ఉండడం చాలా రుద్రైన విషయం.

**అనిల్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్**

మానవత్వపు వేదిక:

గ్రూప్ సభ్యులలో ఎవరికి ఆపద వచ్చిందన్న మాకు మేము గా స్పందించి వారికి అండగా నిలుస్తాం. మానవత్వం వేదికగా ఆత్మీయుల బలగం నిలవడం సంతోషంగా ఉంది.

బోజు నరేష్ పంచాయతీ కార్యదర్శి.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

**డబ్బాపాల కంటే తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం**
**రిలయన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్**

**దౌల్తాబాద్, ఆగస్టు 1 (వుదయం):**



బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ఇచ్చే ముర్రుపాలు శిశువుకు అత్యంత పౌష్టికాహారమని, డబ్బా పాల కంటే తల్లిపాలే ఉత్తమమని రిలయన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు, ఈసీసీ డే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు మహిళలు పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో నవజాత శిశువులకు తల్లిపాలు ఇవ్వడంలో మొహమాటపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి టీకాల్లా పనిచేసి వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. శిశువు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారం ప్రారంభించినప్పటికీ రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం మంచిదని సూచించారు.శిశు మరణాలను తగ్గించడంలో తల్లిపాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు శారీరక, మానసిక వికాసంలో మెరుగ్గా ఎదుగుతారని, డబ్బా పాలు లేదా పోతపాలు తాగే పిల్లల్లో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. గర్భిణీ మహిళలకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని, వారు సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పుట్టబోయే శిశువులకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఆయా రేణుక, గర్భిణీలు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఒప్పంద,పొరుగు సేవల ఉద్యోగుల హర్షం

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి):**

ఒప్పంద,పొరుగు సేవల ఉద్యోగులకు ప్రతినెల ఒకటినే జీతం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ఒకేషనల్ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్. గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఎప్పుడు వస్తుందో తెలియని జీతాలతో సుమారు రెండు దశాబ్దాలకు పైబడి కష్టాలను అనుభవిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభ్యున్నతికి పాటుపడిన ఒప్పంద అధ్యాపకులకు ప్రతి నెల ఒకటినే ప్రజా ప్రభుత్వం జీతాలు అందివ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఒకేషనల్ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ వ్యవస్థలు మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు



ఏ ఉద్యోగి ప్రతినెలా ఒకటినే జీతాలు అందుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు పెట్టి ఆలోచించి ఏ సీఎం చేయని సాహసోపేత నిర్ణయాన్ని రేవంత్ రెడ్డి గారు తీసుకుని తమకు సహాయం చేశారని రవిశంకర్ కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒప్పంద, పొరుగు సేవలు మరియు చిరుద్యోగుల తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆకుల రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే ప్రతీ చిరుద్యోగి కుటుంబాలు ఆనందం తో గడపాలని,ప్రతీ ఒక్కరూ అప్పుల పాలు అవ్వకుండా ఆత్మ గౌరవం తో బ్రతకాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నెలా ఒకటినే జీతాలు ఉద్యోగులకు చెల్లిస్తుండటం తో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే లక్షల మంది చిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పిల్లల స్కూల్ ఫీజుల దగ్గరనుండి కిరాణా కొట్టు ఖర్చులకు డబ్బులు లేక అప్పుల పాలవుతూ ఏండ్ల తరబడి కుటుంబాలను నెట్టుకొస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ చిరు ఉద్యోగుల జీవితాలలో ఆనందం నింపే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీతాల చెల్లింపు నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఒకటవ తేదీనే జీతాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుండటం తో సుమారు ఐదు లక్షల మంది చిరుద్యోగుల కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తోంది. సుమారు ఇరవై సంవత్సరాల నుండి ఎప్పుడు జీతం వస్తుందో తెలియక ఖాళీ కడుపుతో అప్పుల పాలవుతూ జీవితాన్ని నెట్టుకొస్తున్న ఉద్యోగుల కష్టాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి చిరుద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోమారు నిరూపించుకుంది. తమకు ఒకటవ తేదీనే జీతాలు ఇప్పించిన ఆర్థిక శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి, తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారికి ఇంటర్ విద్య కమిషనర్ గారికి,మరియు వివిధ జిల్లాల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్లు మరియు కళాశాలల నాన్ టీచింగ్ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఒకేషనల్ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున పేరు పేరునా ఆకుల రవిశంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీజేపీ ఎస్సీ ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ రామచంద్రం పునర్నియామకం

**పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రామచంద్రం**



దౌల్తాబాద్, ఆగస్టు 1 (వుదయం): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ రామచంద్రం వరుసగా రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివ, రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. సామాజిక న్యాయం, సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని గజ్వేల్ రామచంద్రం స్పష్టం చేశారు.

# భూంపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎర్త్ ఫౌండేషన్ చేయూత

**- వాటర్ ప్యూరిఫై, జిరాక్స్ ప్రింటర్ అందజేత**
**- ప్రారంభించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**అక్బర్ పేట భూంపల్లి ఆగస్టు 01 (వుదయం)**

ఎర్త్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భూంపల్లి లో ఎర్త్ ఫౌండేషన్ అందించిన జిరాక్స్ కమ్ ప్రింటర్, వాటర్ ప్యూరిఫై ని బక్కి వెంకటయ్య ప్రారంభించారు.అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మక విద్య అందుతోందని, భూంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యా,సహపాఠ్య కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో



గ్రామపంచాయతీ, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ సహకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెన్నారెడ్డి, మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, ఉపసర్పంచ్ అనూష, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేశ్వరి, బాలకృష్ణ, ఇందిరా, నవిత, సరిత, నవనీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్షర యోధులకు అరకొర పెన్షనా?

**ఉద్యోగ విరమణ తర్వాత గౌరవప్రదమైన జీవితం ఎప్పుడు...?**
**వివిధ రాష్ట్రాల్లో OPS దిశగా నిర్ణయాలు... పిఆర్టియు (PRTU) తాండూరు అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్ డిమాండ్**

**తాండూర్ ఆగస్టు01 వుదయం ప్రతినిధి :-**

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అక్షర యోధులకు ఉద్యోగ విరమణ తర్వాత అరకొర పెన్షన్లు ఇస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడటం సరైంది కాదని పిఆర్టియు (PRTU) తాండూరు మండల అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితంలో 30 నుండి 35 సంవత్సరాల పాటు సమాజ సేవకు, విద్యార్థుల అభ్యున్నతికి అంకితమైన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎస్ విధానం వల్ల రిటైర్ అయిన ఉపాధ్యాయులకు నెలకు రూ. 560 మాత్రమే పెన్షన్ వస్తోందని, అందులో హెల్త్ స్కీమ్ కోసం రూ. 280 కట్ చేస్తే చేతికి మిగిలేది కేవలం రూ. 280 మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు సమాజానికి సేవ చేసిన ఉపాధ్యాయుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.

ప్రభుత్వాం ఆలోచించాలి:

వివిధ రాష్ట్రాల బాటలో తెలంగాణ అడుగులు వేయాలి: దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ నిర్ణయాలు తీసుకున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్ బాధితులైన ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను తీవ్రంగా పరిగణించి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య, ఆర్థిక భద్రత ఏదీ?: రిటైర్మెంట్ తర్వాత వయసు పైబడి వైద్య ఖర్చులు పెరిగే సమయంలో ఈ అరకొర ఆదాయంతో ఉపాధ్యాయులు




ఎలా జీవించాలని నిలదీశారు.సిపిఎస్ రద్దు - ఒకే డిమాండ్: ఉపాధ్యాయుల సేవలకు తగిన పెన్షన్ భరోసా కల్పించాలని, వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు.

# ఐజ ప్రాణాలపై సర్కారు చెలగాటం!



**అలంపూర్‌లో శరవేగం.. ఇక్కడ ఏళ్లుగా దిక్కులేదు!**
**జనసందోహంతో కమలనాథుల భీకర పోరు.. ఐజలో 'భవన పోరు' ఉధృతం**

**ఐజ, ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి)**

ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది! లక్షకు పైగా జనాభా ఉన్న ఐజ మండల ప్రజల ప్రాణాలంటే సర్కారుకు లెక్కే లేకుండా పోయింది. ఏళ్లు గడుస్తున్నా ఐజ 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం పూర్తి కాకపోవడం పాలకుల ఘోర వైఫల్యానికి, నిలువెత్తు నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం! అసంపూర్తిగా దర్శనమిస్తున్న ఆస్పత్రి భవనం ఎదుట శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'భీకర నిరసన ధర్నా' నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే దిగిరాకపోతే పోరాటాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఐజ ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన సుదీర్ఘ కాలం తర్వాత, అలంపూర్ ఎక్స్ రోడ్‌లో మొదలుపెట్టిన 100 పడకల ఆస్పత్రి పనులు పూర్తయి రోగులకు సేవలు కూడా అందిస్తోంది. కానీ, అంతకంటే ముందే పనులు ప్రారంభమైన ఐజ 30 పడకల ఆస్పత్రి మాత్రం శ్లాబులకే పరిమితమై ఎందుకు మూలనపడింది? ఐజ ప్రజల పట్ల చూపుతున్న ఈ వివక్షకు పాలకులు ఏం సమాధానం చెప్తారు? — ఎస్. రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రహదారిపై నిరసన హోరు ఐజ పట్టణ, మండల అధ్యక్షులు తెలుగునర్సింహ, గోపాలకృష్ణల సమక్షంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి బిజెపి యువ, ఓబీసీ, మహిళా మోర్చా శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చాయి. భవనం ఎదుట బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఐజ పట్టణాన్ని హోరెత్తించారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయి, వైద్యులు వచ్చే వరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు.

# శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**వుదయం, దుబ్బాక (ఆగస్టు 1):**

ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పెద్ద చికోడ్ గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడీలా జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, ఆకుల భారత్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు

**కల్వకుర్తి ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి).**



అర్హత కలిగిన వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని జిల్లెల గ్రామ వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.జిల్లెల గ్రామంలో నిజమైన అర్హులను గుర్తించి స్థానికంగా ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కల్వకుర్తి ఎంపీడీవో, జిల్లెల్ల గ్రామ కార్యదర్శి కి ఆ గ్రామ వార్డు సభ్యులు శనివారం వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు అర్హత లేని వారికి ఇందిరమ్మఇండ్లు కేటాయిస్తే నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముత్యాల నరేష్, గుమ్మ కొండ నాగ మణి మహేందర్, నాప శ్రీశైలం, చిక్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన శ్రీ వైకుంఠపురం కమిటీ సభ్యులు



**సంగారెడ్డి వుదయం**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో శ్రీ వైకుంఠపురం దేవాలయ కమిటీ సభ్యులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించనున్న వేడుకలకు హాజరుకావాలని మంత్రిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు డాక్టర్ అరుణ, దేవేందర్, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

# పసి రక్తంతో వ్యాపారమా? 'ముస్కాన్' దెబ్బకు గుండెల్లో రైళ్లు!



**ఇటుకల బట్టీలు, వర్క్‌షాపుల గుట్టురట్టు.. 113 మంది చిన్నారులకు అభయహస్తం**

**(గద్వాల జులై 01 (వుదయం కరస్పాండెంట్)**

కాలే కడుపులు, కన్నీటి కళ్లు..యజమానుల నిర్బంధంలో నలిగిపోతున్న బాల్యానికి గద్వాల పోలీసులు ప్రాణదానం చేశారు! కనీస కనికరం లేకుండా, చవకగా దొరికే పసిపిల్లల శ్రమను పిండుకుంటున్న వ్యాపార రాబందుల వేటకు స్వస్తి పలికారు. 'ఆపరేషన్ ముస్కాన్12'తో హోరెత్తించి 109 మంది బాలురు, నలుగురు బాలికలతో కలిపి 113 మంది ప్రాణాలను నరకం నుంచి బయటకు లాగారు. సొంత రాష్ట్రం పిల్లలే కాదు, పొరుగు రాష్ట్రాల నుంచి తెచ్చుకుని మరీ వెట్టి చేయిస్తున్న 35 మంది యజమానులపై కేసులు పెట్టి జరిమానాలు గుప్పించారు. "ఈ పిల్లలకు కావాల్సింది శ్రమదోపిడీ కాదు.. చదువుల భరోసా!" అని ఎస్పీ హెచ్చరించారు.

# తండా పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించండి తహశీల్దార్ సారు"



**- తహశీల్దార్ మాణిక్ రావు కు సామాజిక కార్యకర్త సోనాక్షి వినతి"**

**సత్తుపల్లి/వేంసూరు, ఆగస్టు 01(వుదయం ప్రతినిధి )**

ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల చౌడవరం తండాలో సామాజిక యువ ఉద్యమకారిణి వడిత్యా సోనాక్షి గడప గడపకు తిరిగి సమస్యలపై సర్వే చేశారు. అక్కడ నివసిస్తున్న 70 కుటుంబాలకు చెందిన మైదాన ప్రాంత గిరిజన పేదలకు ఇండ్ల పట్టాలు లేవని మా తండా పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించండి తహశీల్దార్ సారు అంటూ శనివారం సామాజిక యువ ఉద్యమకారిణి వడిత్యా సోనాక్షి వేంసూరు తహశీల్దార్ జె.మాణిక్ రావు కు వినతిపత్రాన్ని ఇచ్చారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గతంలో పాలకులు తమ తండాలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని అట్టి స్థలాలలో కాలక్రమేనా గూడు లేని గిరిజన పేదలు ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నారని ప్రస్తుతం నివాసం ఉంటున్న అట్టి పేదలకు ఇళ్ల పట్టాలు,హక్కుపత్రాలు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతే కాకుండా కల్లూరు సబ్ కలెక్టర్ కు,జిల్లా కలక్టర్ కు, వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అప్పటికి పట్టాలు, హక్కుపత్రాలు ఇవ్వకుంటే హైదరాబాద్ లోని సీసీఎల్ఏ ను,ఎస్టీ కమీషన్ ను సంప్రదిస్తామని స్పష్టం చేశారు.

# ఎర్రగడ్డలగూడెం గ్రామంలో రచ్చబండ వద్ద పలు అభివృద్ధి పనులను సమీక్షించిన



**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 1**

నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎర్రగడ్డలగూడెం గ్రామంలో రచ్చబండ వద్ద పలు అభివృద్ధి పనులను సమీక్షించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమే ప్రభుత్వ లక్ష్య సాధనకు బలమని మంత్రి అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన, స్థానికులతో సమావేశమై పలు హామీలు ప్రకటించారు.గ్రామానికి విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సెప్టెంబరులో శంకుస్థాపన నిర్వహించి మూడు, నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామ అంతర్గత రహదారుల అభివృద్ధికి రూ.60 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి రూ.20 వేల కోట్లు వెచ్చిస్తున్నామని పేర్కొన్న మంత్రి, గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.2.5 కోట్ల రుణాల చెక్కులను ఆగస్టు 15న అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్య బియ్యం మిల్లుతో పాటు నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లోనూ మిల్లుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రతి వారం ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే జీఎంతో బీజేపీ భేటీ



**మధిర, ఆగస్టు 1, వుదయం ప్రతినిధి:**

మధిర రైల్వే స్టేషన్ ఇన్స్పెక్షన్ నిమిత్తం శనివారం మధిర విచ్చేసిన దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ గారిని మధిర టౌన్ మరియు మండల నాయకులు కలసి మధిర రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేయవలసిన రైళ్లను కొత్త రైళ్లకు స్థాపేజీ ఇవ్వటం మరియు స్టేషన్లో నెలకొన్న ఇతర సమస్యలపై కోచ్ ఇండికేటర్ డిస్ప్లే బోర్డులు, మంచినీటి సరఫరా,శౌచవాలయ ఏర్పాటు, రెండో ఫ్లాట్ ఫామ్ లో షెడ్ల నిర్మాణం తదితర అంశాలపై మెమోరాండం ఇవ్వటం జరిగింది.రెండు తెలుగు రాష్ట్రాలకు వారధిగా వంద గ్రామాలకు కూడలుగా ఉన్న మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని రైల్వే జిఎంని కోరడం జరిగింది.బిజెపి టౌన్ మరియు రూరల్ అధ్యక్షులు శివరాజు సుమంత్,గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోఏలూరినాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు ,గుండా చంద్రశేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్,చక్రవర్తుల వరదరాజన్, దుగ్గిదేవర మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఎదురొడ్డి పోరాడుదాం"




**- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు**

**సూర్యాపేట ఆగస్టు 01;వుదయం ప్రతినిధి**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు ఆరోపించారు.శనివారం సూర్యాపేటలోని రిధికా ఇన్ హోటల్ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చట్టాలు తెస్తున్నారని మండిపడ్డారు.సమ్మెను చట్టవిరుద్ధంగా ప్రకటించి, సమ్మె చేసిన వారిని జైల్లో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ పై సీలింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు."దేశంలోని కార్మిక వర్గాలంతా ఏకమై నియంతృత్వ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలపై నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని, హమాలీ, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ బలంజిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో 5000 మంది సభ్యత్వంతో కార్మికుల పక్షాన పోరాడుతున్నామని జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్ తెలిపారు.ఈ మహాసభలో ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు, గుగులోతు రాజారాం, తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, ఖమ్మంపాటి అనంతయ్య, సారి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి అంధులకు చూపు ప్రసాదించండి



**మధిర, ఆగస్టు 1, వుదయం ప్రతినిధి:**

మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరావు (బాబు) ప్రథమ సోదరి బోజడ్ల బ్రహ్మమ్మ (భర్త కీర్తిశేషులు నరసింహారావు) ఈ నెల 20 న పరమపదించగా వారి నేత్రాలను ఖమ్మం నేత్రనిధి ద్వారా బహుకరించారు.వారి నేత్రాలతో ఇద్దరు కార్నియా అంధులకు చూపు ప్రసాదించబడింది. శనివారం బ్రహ్మమ్మ పెద్దకర్మ పురస్కరించుకొని ఖమ్మం నేత్రనిధి బాధ్యుడు,తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు, నేత్రదాత కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం, మెమెంటో, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతుల మీదుగా అందజేశారు. పరమపదించిన వారి కుటుంబ సభ్యులంతా, కార్నియా అంధులకు చూపునిచ్చే నిమిత్తం అభ్యుదయ భావంతోముందుకు రావాలని డాక్టర్ రామనాధం పిలుపునిచ్చారు.మరణించిన వ్యక్తుల యొక్క చర్మం కూడా ప్రత్యేక శరీర భాగాలలో సేకరించి, ఉస్మానియా హాస్పిటల్ లోని స్కిన్ బ్యాంకు లో నిల్వ చేసి, కాలిన గాయాలతో ఇబ్బంది పడే అభాగ్యులకు అమర్చి, వారు త్వరగా స్వస్థత పొందేలా చేయవచ్చని,ఈ విషయంలో హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ స్కిన్ డిపార్ట్మెంట్ మరియు స్కిన్ బ్యాంక్ బాధ్యులు ప్రముఖ డాక్టర్ పి.లక్ష్మి వారి సిబ్బంది పూర్తి సహకారం అందించ గలరని, అందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావాలని నాగేశ్వరావు కోరారు.

# చందనపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను సూచించిన



**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 1**

నల్గొండ మండలం,చందనపల్లి: గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం చందనపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామస్తులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న చెత్త నిల్వ కేంద్రాన్ని జనావాసాలకు దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం అక్కడ పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.1.50 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. సొంత స్థలం ఉన్న అర్హులందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో గుడిసెలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల్లో ఉపకేంద్రం నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఇప్పటికే రాష్ట్రంలోని 70 శాతం గ్రామాల్లో ఉపకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాలను నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పాఠశాలలో కంప్యూటర్ విద్య అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. అలాగే గ్రామంలోని మహిళా సంఘాలకు రూ.1.50 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు హైవే పై రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు




**ముగ్గురు యువకులు మృతి మరొకరి పరిస్థితి విషమం**

**చిలుకూరు ఆగస్టు 01:( వుదయం )**

మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల నేషనల్ హైవే పై శనివారం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగినాయి,మండలం లోని సీతారామపురం స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనం అశోక్ లైలాండ్ ట్రాలీ ఆటో ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.మృతుడు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19)ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తున్నారు. సీరియస్ గా ఉన్న మరో వ్యక్తి భోజ్య తండా కు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండ గా గుర్తించారు . స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ భూక్య నరసింహ మృతి చెందాడని నిర్ధారించారు . గుగులోతు గోపి రాములు ఆరోగ్య పరిస్తితి అత్యంత విషమం గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. రెండో ప్ర మాదం మండలంలోని జానకి నగర్ స్టేజి వద్ద హుజూర్నగర్ నుంచి కోదాడ వైపు వెళుతున్న హుజూర్నగర్ మండల పరిధిలోని బూరుగడ్డకు చెందిన గడ్డం లోకేష్ (19), ఎన్టీఆర్ జిల్లా షేర్ మహమ్మద్ పేట కు చెందిన చల్లా అనిల్(20)లు ఇద్దరూ దగ్గర బంధువులు, వరుసకు బావ బామ్మర్దులు వీరు మఠంపల్లి లోని ఫంక్షన్కు వెళ్లి స్కూటీ పై తిరిగి వెళుతుండగా, జానకి నగర్ స్టేజి దగ్గర అతివేగంతో బ్రేక్ వేయడంతో రహదారిపై పడి తలలు పగిలి మృతి చెందినారు, మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, మృతుడు లోకేష్ తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ రెండు ప్రమాదాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ బాబు తెలిపారు,

# అనారోగ్య బాధిత కుటుంబాలను పరామర్శించిన అశ్వారావుపేట బీ ఆర్ ఎస్ నాయకులు





**అశ్వారావుపేట, ఆగస్టు 1, వుదయం ప్రతినిధి:**

అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులను అశ్వారావుపేట బీ ఆర్ ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన చోట ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ముందుగా సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న LIC ఏజెంట్ కొనకళ్ళ రమేష్ తండ్రి కొనకళ్ళ వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అనంతరం క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న ఆర్ సీ ఎం చర్చి పాస్టర్ దుక్కిపాటి ఛార్లెస్ కుమార్‌ను పరామర్శించారు. ఆయనకు పండ్లు, బ్రెడ్ అందజేయడంతో పాటు రూ.3,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే హార్ట్ సమీపంలో ట్యూమర్‌తో బాధపడుతున్న బొమ్మగాని లచ్చిబాబును పరామర్శించి, పండ్లు, బ్రెడ్ అందజేసి రూ.5,000 నగదు సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాధితులు ముగ్గురూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి, డా. ప్రసాద్, కాసాని చంద్రమోహన్, కాసాని పద్మ, అశ్వారావుపేట మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, జుజ్జారపు శ్రీరామమూర్తి, అచ్యుతాపురం బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పంబి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ తగరం జగన్నాథం, సొసైటీ డైరెక్టర్ తెల్లమేకల కన్నయ్య, మాజీ సర్పంచ్ బెల్లం గణేష్, సంతపూరి కొండ, తెల్లమేకల మారేషు, ఎర్రగోర్ల ఆది, నక్కా చిరంజీవి, కొనకళ్ళ చిన్నారావు, వార్డు సభ్యులు కోటమర్తి అప్పారావు, కాసిన చిన్ననాయుడు, నారం రామకృష్ణ, రాంబాబు, కొనకళ్ళ గంగాధర్, పెంటపాటి సతీష్ (సర్పంచ్ అభ్యర్థి), జూపల్లి భుజంధర్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, ఆరేపల్లి గోవింద్, మోటూరి మోహన్, పాలవలస జీవనరావు, తగరం హరి, శ్రీను, ఉపసర్పంచ్ సంగీత వీరరాజు, రాజనాల గంగాధర్, పండు, శివతో పాటు అచ్యుతాపురం బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా.. జీఎంకు వినతిపత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు01 (వుదయం ప్రతినిధి)**

మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అడ్వైజర్ బోర్డు చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పి.వి.కె5 ఇంక్లైన్, వికె కోల్ మైన్స్‌తో పాటు ఆర్‌సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఎస్ఎన్‌పీసీ, ఏరియా స్టోర్స్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, జీవీటీసీ, సివిల్ డిపార్ట్‌మెంట్, డిస్పెన్సరీ తదితర విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 4 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న బొగ్గు బ్లాక్‌ల వేలంలో మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్. వెంకటరమణకు ఐఎన్‌టీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.డి. రజాక్ మాట్లాడుతూ తెలంగాణకు కొంగుబంగారంగా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉన్న సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 137 సంవత్సరాల అనుభవం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణికే తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. తాడిచర్ల2 బొగ్గు బ్లాక్‌ను సైతం పూర్తిగా సింగరేణి సంస్థ ద్వారానే నిర్వహించాలని కోరారు. తద్వారా భీముడు, జీదుల రాజేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, మేంగాని అశోక్, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి. సత్తార్ పాషా, ఈ. మోహన్‌రెడ్డి, డి. శంకర్‌బాబు, కె. నటరాజ్, సిహెచ్. సాగర్, మల్లికార్జునరావు, భరత్, జలి కిరణ్, సీతారాం, లగ్గాల అజయ్, ఎం.డి. సమీర్, కె. నాగేశ్వరరావు, భానుకమల్, రాజశేఖర్, వై. శంకర్రావు, వల్లల సాంబమూర్తి, కె. కుమార్, ఎస్.డి. యాకుబుద్దీన్, గులాం గౌస్, దుర్గా సింగ్, హైదర్ అలీ, బొజ్జ వెంకటస్వామి, ప్రభాకర్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, ఫిట్టర్ నరేష్, బండి సంపత్, అల్తాఫ్, శ్రీకాంత్ శర్మ, శేఖర్, గిరిబాబు, ఏసురత్నం, సలిగంటి శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎస్. మహేశ్వరరావు, కట్ట నరసింహారావు, చిప్ప నరేష్, దాసరి శ్రీను, కృష్ణ, చందులాల్, ఖాజా పాషా, రమేష్, రబ్బాని, భూక్య బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, సందీప్, సింగ్, వెంకటేశ్వరరావు, రంగినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు వెంకట దుర్గా, అశ్విని, వాసంతిక, అనుష, ఉమా స్పందన, రమణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

# విద్య, వైద్యం మెరుగైతేనే సామాన్య కుటుంబాల ప్రగతి: ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చండూరు, ఆగస్ట్ 01 (వుదయం):**

చండూరులో అరకొర వసతులతో నడుస్తున్న ప్రభుత్వాసుపత్రి స్థానంలో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ఫౌండేషన్ తదుపరి లక్ష్యమని ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన చండూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ మాసరాజుతో ప్రత్యేకంగా సమావేశమై ఆసుపత్రి ప్రస్తుత పరిస్థితి, రోగుల రద్దీ, సిబ్బంది కొరత, మౌలిక వసతుల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమాజంలో విద్య మరియు వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఈ రెండూ సరిగ్గా అందనంత వరకు సామాన్య కుటుంబాల జీవన ప్రమాణాలు ఏమాత్రం మెరుగుపడవని అభిప్రాయపడ్డారు. తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు ఎక్కువగా విద్యా రంగంపైనే దృష్టి సారించి, మారుమూల ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని కల్పించామని గుర్తుచేశారు. విద్యార్థుల చదువుకు రవాణా సమస్య అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే ఆ కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఇకపై నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో నాణ్యమైన, ఆధునిక వసతులతో కూడిన వైద్య సేవలు స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ఫౌండేషన్ ముఖ్య ధ్యేయమని ప్రకటించారు.రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఎదుగుతున్న చండూరు లాంటి కీలక ప్రాంతంలో కేవలం ఆరు పడకల ప్రభుత్వాసుపత్రి మాత్రమే ఉండడం, అది కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరి సేవలు అందించ లేకపోవడం తీవ్ర విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యవస్థలలో లోపాలు ఉన్నప్పుడు వాటిని సవరించేలా ప్రశ్నించే తత్వాన్ని యువత పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో మార్పు రావాలంటే యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం తమ పుట్టినరోజును జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చినట్లే, నాటి సమాజ అభివృద్ధి కోసం, ప్రభుత్వ వ్యవస్థల బలోపేతం కోసం ఏడాదికి కనీసం ఒక రోజు కేటాయించి ఆలోచించాలని పిలుపునిచ్చారు.తాను ఏ ఒక్క రాజకీయ నాయకుడిని లేదా పార్టీని విమర్శించడం లేదని, సమాజ హితం కోరి మాత్రమే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నానని స్పష్టం చేశారు. నాయకులు, ప్రజలు, యువత అంతా కలిసికట్టుగా కృషి చేసినప్పుడే వ్యవస్థలు మెరుగుపడతాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఈఎల్వీ ఫౌండేషన్ ప్రతినిధి అశోక్‌తో పాటు స్థానిక పట్టణ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ..

**తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం.**

**పరకాల, ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి):**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పరకాల సీడీపీఓ సింధు రాణి ఆధ్వర్యంలో శనివారం పరకాల ప్రభుత్వ సీహెచ్‌సీ ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వైద్య నిపుణులు వివరించారు.

శిశువు జన్మించిన గంటలోపే తల్లి నుంచి వచ్చే ముర్రు పాలను తప్పనిసరిగా పట్టించాలని, తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించడంతో పాటు, రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ విక్రమ్, డైటీషియన్ తిరుపతి, డ్యూటీ వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆహార భద్రత సవరణలు అడ్డుకుందాం



యాదాద్రి భువనగిరి.

అంత్యోదయ అన్న యోజన (AAY) లబ్ధిదారులను రోడ్డున పడేసే ఆహార భద్రత చట్ట సవరణలను అడ్డుకుందాం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో భూమి, ఉపాధి పోరాటాలను కొనసాగిద్దాం

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి గారి ఆశయ సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జాతీయ ఆహార భద్రత చట్ట (NFSA) సవరణలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.

శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 20వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన " ఆహార భద్రత చట్టము కేంద్ర ప్రభుత్వ వైఖరి " పై జరిగిన "చర్చా వేదిక " లో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ చట్ట సవరణల వల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన అంత్యోదయ కార్డుదారులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నూతన సవరణల వల్ల అంత్యోదయ కార్డుదారులకు ఉచిత రేషన్ కోటా తగ్గింపు తోపాటు అత్యంత పేద కుటుంబాలకు నెలకు ఇచ్చే 35 కేజీల ఉచిత ఆహార ధాన్యాల కోటాను భారీగా తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కొత్త నిబంధనల పేరుతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల అంత్యోదయ కార్డులను రద్దు చేసే అవకాశం కూడా ఉన్నదని తెలిపారు. రోజువారీ కూలీ చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సబ్సిడీ ఆహారం అందకపోతే దేశంలో మళ్లీ ఆకలి చావులు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. మార్కెట్‌లో అధిక ధరలకు ధాన్యాలు కొనలేక పేద కుటుంబాల జీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతుందని అన్నారు. పేదల రేషన్ హక్కులకు భంగం కలిగించే ఏ ఒక్క సవరణను కూడా ప్రభుత్వం చేపట్టొద్దని నర్సింహ డిమాండ్ చేశారు. ఆనాడు దొరలకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కావాలని నినాదంతో పోరాడి హక్కులు సాధించిన వీర యోధుడు కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద అన్ని వర్గాల ప్రజలు తిరగబడద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, తిరందాసు గోపి విజ్ఞాన ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ పాల్గొని మాట్లాడగా ప్రజా సంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, బుర్రు అనిల్, వడ్డబోయిన వెంకటేష్, గాడి శ్రీనివాస్, గంధమల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, కొత్తపల్లి లలిత, వి. రాంబాబు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలు వెలకట్టలేనివి

ఘనంగా ఆటో డ్రైవర్లకు సన్మానం

మునగాల, ఆగస్టు 01 (వుదయం):

ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లను గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆటో డ్రైవర్లకు శాలువాలు కప్పి సత్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పగలనకా, రాత్రనకా ప్రజా రవాణాలో కీలకపాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యాలు, బస్సు సౌకర్యాలు లేకపోయినా విద్యార్థులు, రైతులు, కూలీలు, వ్యాపారులు తదితరులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తూ ఆటో డ్రైవర్లు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వాలు సబ్సిడీలు అందించడంతో పాటు బీమా సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన ఆటో డ్రైవర్లను గుర్తించి ప్రతినెలా పెన్షన్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు షేక్ నాగులు, రేపూరి బాబు, వీరబోయిన నాగరాజు, మీసాల రమేష్, వేముల రామయ్య, బుద్ధి సాయి, పుల్లూరి మణికంఠ, వెంకటేష్, వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, గ్రామ పెద్దలు వీరబోయిన వినోద్, వీరబోయిన వెంకన్న, అల్లి చిన్న వెంకయ్య, కారంగుల పుల్లయ్య, వీరబోయిన నారయ్య తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీపై కంది విత్తనాలు




మునగాల, ఆగస్టు 01 (వుదయం):

మునగాల మండలంలో ఆరుతడి పంటలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై కంది విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. మునగాల వ్యవసాయ అధికారి కార్యాలయంలో పీఆర్‌జీ-176 రకం కంది విత్తనాలు 100 కిలోలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నాలుగు కిలోల విత్తనాల సంచి పూర్తి ధర రూ.520 కాగా, సబ్సిడీపై రైతులకు రూ.400కే అందజేస్తున్నట్లు తెలిపారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు దరఖాస్తు నింపి మునగాల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి బుంగరాజు సూచించారు.

# భవిష్యత్తు కోసం చెట్లు నాటండి



యాదాద్రి భువనగిరి.

భవిష్యత్తు తరాల జీవరాసుల మనుగడ కోసం విస్తృతంగా చెట్లు నాటి పరిరక్షించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వన మహోత్సవం సందర్భంగా చెట్లు నాటారు. జిల్లా వ్యాప్తంగా 6 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా,ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. భువనగిరి పట్టణంలో 60 వేల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పే ర్కొ న్నా రు . కా ర్య క్ర మం లో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ , వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజులవెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,DFOసుధాకర్ రెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుకూర వెంకటేష్ , మున్సిపల్ కౌన్సిలర్ లు , బొంతల నర్సింగరావు, శ్రీ వాణి గణేష్ రెడ్డి,సంఘవి కరుణాకర్,అటవీ శాఖ అధికారులు కే రమేష్ నాయక్,డి శ్రీను , పోత్నక్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య



సూర్యాపేట ఆగస్టు 01; వుదయం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అనేది సమాజానికి ఒక పెద్ద శాపమని, దీనిని రూపుమాపడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో అమ్మాయిలు, యువతులు సోషల్ మీడియా వాడకంలోనూ, కొత్త పరిచయాల విషయంలోనూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఉపాధి, మరియు ఉద్యోగాల మోసపూరిత మాటలు చెప్పే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. మహిళలు మరియు బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లను (ఉదాహరణకు: 1098, 181) అందుబాటులో ఉంచడం, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా ధైర్యంగా ఎదుర్కొంటారు, ఉపాధ్యాయులకు లేదా కుటుంబ సభ్యులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్ ఏంటిఏస్ భవ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మానవ అక్రమ రవాణా వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సు విద్యార్థులలో ఎంతో చైతన్యాన్ని నింపింది.

# గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం



పెద్ద సూరారం చిన్న సూరారం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 1:

నల్గొండ జిల్లా గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామపంచాయతీలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సమీక్షించిన అనంతరం గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మంత్రి పరిశీలించి, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పెద్ద సూరారం గ్రామానికి విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేసినట్లు ప్రకటించిన మంత్రి, సెప్టెంబర్‌లో శంకుస్థాపన నిర్వహించి మూడు నుంచి నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామంలోని అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్న ఆయన, పెద్ద సూరారం మహిళా సంఘాలకు ఆగస్టు 15న రూ.2.5 కోట్ల రుణాల చెక్కులు అందించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు చిన్నతరహా పరిశ్రమలు, బియ్యం మిల్లుల వంటి ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న సూరారం పెద్ద సూరారం మధ్య బియ్యం మిల్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లోనూ బియ్యం మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మంత్రి కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించామని, రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 25 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రతి వారం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. ఆదివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జానమ్మ, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమ్మపాలెంలో తల్లిపాల వారోత్సవాలు



సత్తుపల్లి ఆగస్టు 1 ( వుదయం ప్రతినిధి)

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వేంసూరు మండల పరిధిలోని అమ్మపాలెం లక్ష్మీ నారాయణ పురం అంగన్వాడీ సెంటర్లలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వసంత రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ వసంత రాణి తల్లులకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు ముర్రుపాలు ప్రాముఖ్యత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు బాలింత ఆహారం మరియు పిల్లల యొక్క ఎత్తు బరువులు పరిశీలించి వారి యొక్క పోషణస్థితి గురించి తల్లులకు వివరించనైనది. ర్యాలీ చేయనైనది ఈ కార్యక్రమంలో అమ్మపాలెం సర్పంచ్ ప్రసన్న ఏఎన్ఎం అరుణ కుమారి అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర రాధా రాణి పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# కక్కిరాల రత్నాకర్ రావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



దమ్మపేట, ఆగస్ట్ 1,(వుదయం ప్రతినిధి ):

దమ్మపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కిరాల రత్నాకర్ రావు అనారోగ్యంతో మరణించగా, వారి మరణవార్త తెలిసిన వెంటనే శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీకి ఆయన అందించిన సేవలకు గుర్తుగా, ఆయన పార్థివదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి గౌరవాన్ని అంకితం చేశారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు,మరియు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు ,పగడల రాంబాబు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ ,పాందేటి పెద్ద వెంకటేశ్వర రావు , పిట్టల శ్రీను, చిన్నశెట్టి గోపి ,జి నాగరాజు, దేవయ్య , అయ్యప్ప , జెట్టి వెంకటేశ్వర రావు ,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలకే కాదు.. గడువులోపు పనులు పూర్తి చేయడమే మా లక్ష్యం.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజిపేట్ ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి):

ప్రతి డివిజన్ అభివృద్ధే ధ్యేయం.. ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే నాయిని...

రూ.1.49 కోట్లతో 49వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే నాయిని...

తేదీ :01/08/2026శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్ పరిధిలో సుమారు రూ.1.49 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తాము కేవలం శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు ఏర్పాటు చేసే రాజకీయాలకు పరిమితం కాదని, ప్రతి పనిని నిర్దిష్ట గడువులో పూర్తి చేయించడమే తమ లక్ష్యమని అన్నారు. వారం, పది రోజులు లేదా నెల రోజులకు మించకుండా పనులను పూర్తి చేసేలా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే నాయిని,తాను ఎన్నికైన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నానని చెప్పారు. ప్రతి డివిజన్‌కు కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను కేటాయించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి రుణపడి ఉన్నానని, ఆ రుణం తీర్చుకునేందుకు అంకితభావంతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, సమస్యలు ఎదురైనప్పుడు రాజకీయాలకు అతీతంగా వాటి పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను స్వాగతిస్తూ వాటిని పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# బోజడ్ల కుటుంబానికి బ్రహ్మమ్మ అండ



మధిర, ఆగస్టు1,వుదయం ప్రతినిధి:

మధిరలో ఇటీవల మృతి చెందిన బోజడ్ల బ్రహ్మమ్మ దశ దినక ర్మ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పాల్గొని, బ్రహ్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ,కుటుంబం మొత్తాన్ని తన ప్రేమ,ముందుకు నడిపించిన బ్రహ్మమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆమె చూపిన బాట, పంచిన ఆప్యాయత సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మమ్మ సోదరుడు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు,కుమారుడు బోజడ్ల ప్రణీత్ కుమార్, కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్,కౌన్సిలర్ వెం క ట రా వు , కౌ న్సి ల ర్ విజయ,పలువురు స్థానిక నా య కు లు , బం ధు మి త్రు లు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ను కలిసిన ఆరు జిల్లాల పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు



దమ్మపేట, ఆగస్టు 1, (వుదయం ప్రతినిధి ):

హైదరాబాదులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను తెలంగాణలోని ఆరు జిల్లాల పామాయిల్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ పామాయిల్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాదు, శాంభరెడ్డి తో కలసి మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను, వీరు కలిశారు.ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు ప్రభుత్వం లో మంత్రి తుమ్మల చేపడుతున్న కృషి ని ఈ సందర్బంగా మంత్రి తుమ్మల ను అభినందించారు. దేశం లోనే పామ్ ఆయిల్ సాగులో తెలంగాణ ని నెంబర్ వన్ గా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తుమ్మల తెలిపారు.పామ్ ఆయిల్ రైతులు ఎదురుకుంటున్న ప్రధాన సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకురాగా తప్పకుండా పరిష్కరిస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ ఆగస్టు 01 (వుదయం ప్రతినిధి):**

గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతూ , అభిషేక్ సింగ్వి లాంటి మంచి న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టు లో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు. గౌరవెల్లి, పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని, రైతులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

# ఉత్తర తెలంగాణకు సాగునీరే లక్ష్యం



**పెద్దపల్లి (అంతర్గాం) ఆగస్టు-1 (వుదయం ప్రతినిధి)**

ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారని, 1959లో కడెం ప్రాజెక్టుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందన్నారు. 2004 జూలై 28న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తుండగా, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టుకు దివంగత శ్రీపాదరావు పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ఎల్లంపల్లి రిజర్వాయర్ అప్పటి ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండేదని, ఇక్కడి నీటిని కాళేశ్వరం నీరుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ పలు కారణాల వల్ల సాధ్యపడలేదన్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని లిఖితపూర్వకంగా సూచించిందని తెలిపారు. ఇటీవల జరిగిన సాంకేతిక సమావేశంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్‌డీఎస్‌ఏ అధికారులు కూడా నిపుణుల కమిటీ సూచనల మేరకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు. డీపీఆర్ ప్రకారం షీట్‌పైల్ ఫౌండేషన్ నిర్మించాల్సి ఉండగా స్కాంట్ పైల్ ఫౌండేషన్ నిర్మించారని, మూడు బ్యారేజీల పునాదుల నాణ్యతపై నిపుణులు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. గత రెండు నెలలుగా ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనల మేరకు మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు గంట గంటకు నీటిని ఎత్తిపోస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినప్పటికీ దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరురంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని విమర్శించారు.ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, గత 34 నెలలుగా కాళేశ్వరం మూడు బ్యారేజీల నుంచి ఒక్క చుక్క నీటిని కూడా ఎత్తిపోకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించి 340 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించామని, 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.80 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులను సందర్శించి ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రకృతి అనుగ్రహంతో మంచి వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండుతున్నాయని, రైతులకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తోందన్నారు.కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి ఎన్‌డీఎస్‌ఏ అనుమతించలేదని, దీనిపై అనవసర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు నీటి తరలింపు పనులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని, మిడ్ మానేరు, ఫ్లడ్ ఫ్లో కాలువ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించబడినవేనని పేర్కొన్నారు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాసిరకంగా నిర్మించడంతోనే దెబ్బతిన్నాయని అన్నారు. గురుత్వాకర్షణ ద్వారా నీరు వచ్చే అవకాశమున్నప్పటికీ భారీ ఎత్తిపోతల ద్వారా వేల కోట్ల రూపాయల విద్యుత్ వ్యయం జరిగేలా ప్రాజెక్టు రూపొందించారని విమర్శించారు. నీటిపారుదల రంగంలో తుగ్లక్ నిర్ణయాలతో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, గడ్డం వినోద్ కుమార్, వెడ్మ బొజ్జు , మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవి



జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న

**కామారెడ్డి, ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి):-**

ఆగష్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు.
ఈ సంవత్సరం తల్లి పాల వారోత్సవాల యొక్క నేపథ్యం " "స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు - ఫలితాలనిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయడం" తో తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పాలిచ్చే తల్లులకు అవసరమైన మద్దతు అందించడం, అనుబంధ పోషకహార పద్ధతులను మెరుగు పరచడం, గృహ సందర్శన ద్వారా అవగాహన వంటి కార్యక్రమాలను అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రసవం అయిన వెంటనే పసుపు రంగులో వచ్చే ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు మాత్రమే పట్టే విధంగా కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలని, బిడ్డ వయస్సు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలు బిడ్డను విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి కాపాడతాయి అని, బిడ్డకు తల్లి పాలు తాగించడం వల్ల తల్లులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత పెరుగుతాయి అని అనేక అంశాల గురించి గర్భిణి, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

# మానవత్వాన్ని చాటిన ఆర్ ఎస్సై సాయిప్రసన్న

**కామారెడ్డి, 1 (వుదయం ప్రతినిధి):-**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఇందిర(22) మహిళకు ఓ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో వెంటనే స్పందించి రిజర్వడ్ ఎస్సై సాయి ప్రసన్న ను సంప్రదించడంతో వెంటనే స్పందించి ఓ నెగటివ్ రక్తాన్ని రెయిన్ బో రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, ప్రజలను రక్షించే ఎస్సైగా ఉంటూనే మహిళ ప్రాణాలను కాపాడడం కోసం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన సాయి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సైఫ్, బట్టు, భరద్వాజ్ లు పాల్గొనడం జరిగింది.

# కోర్టుల భవన నిర్మాణానికి నిధులకు కృషి చేస్తా



మంత్రి అడ్లూరికి వినతిపత్రం జగిత్యాల బార్ అసోసియేషన్

**ధర్మపురి, ఆగస్ట్02(వుదయం ప్రతినిధి):**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టు భవన సముదాయానికి నూతనంగా మంజూరైన ఫ్యామిలీ కోర్టు, అదనపు మున్సిఫ్ కోర్టు నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు మంజూరయ్యేలా చూస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. శనివారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జగి త్యాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు జగిత్యాలకు రెండు నూతన కోర్టులను మంజూరు చేసిందని,వాటి నిర్మాణాలకు నిధులు విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని మంత్రిని కోరారు. కొత్త కోర్టులు అందుబాటులోకి వస్తే జిల్లా ప్రజలకు, కక్షిదారులకు వేగవంతంగా న్యాయం జరుగు తుందని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పంది స్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక, న్యాయశాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య,ఉపా ధ్యక్షుడు మర్రిపెల్లి సత్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి అందే మారు తి,మాజీ అధ్యక్షుడు,సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాము లు, న్యాయవాది గొంటి కిరిటి, ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెన్‌గంగ, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న వెంకట్రావుపేట వంతెన, పారిగాం ప్రాంతాలను, అలాగే కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నది ప్రవాహాన్ని పరిశీలించి అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పెన్‌గంగ, ప్రాణహిత నదుల ఉధృతి దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోప్‌లు, లైఫ్ బాయ్‌లు, లైఫ్ జాకెట్లు తదితర అత్యవసర రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.వరద ఉధృతి పూర్తిగా తగ్గిన తర్వాత మాత్రమే వాహనాలు, ప్రజల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే నదులు, వాగుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చేపల వేట కోసం నదిలోకి దిగే సాహసం చేయవద్దని, భారీ వరద ఉధృతి నేపథ్యంలో పడవలు నడపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అధికారుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఈ పరిశీలనలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీఏ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, ఆగస్టు 1 (వుదయం ప్రతినిధి):-**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఫీల్డ్ విజిట్ లో భాగంగా జిల్లా రవాణా ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యాలయం అంతటా పరిశీలించి ఆవరణలో మొక్కని నాటారు.ఈ కార్యక్రమంలో అధికారులు డిటిఓ సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్, నారాయణ, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఏవో నజీర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధిపేట కేసిఆర్ నగర్‌లో పోలీసుల మెరుపు దాడులు!

**సిద్దిపేట, ఆగస్టు 01 (వుదయం బ్యూరో)**



శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా సిద్ధిపేట పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సిద్ధిపేట IIటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసిఆర్ నగర్ 2 బిహెచ్కె సముదాయంలో శనివారం ఉదయం పోలీసులు ఒక్కసారిగా *విస్తృత 'కమ్యూనిటీ కాంటాక్ట్‌ప్రోగ్రామ్' నిర్వహించారు. సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి నేరుగా పర్యవేక్షణలో జరిగిన ఈ మెరుపు తనిఖీల్లో ప్రతీ బ్లాక్‌ను పోలీసులు క్షుణ్ణంగా సోదా చేశారు. సరైన పత్రాలు (ఆర్సీ, ఇన్సూరెన్స్ మొదలైనవి) లేని 49 బైక్‌లు, 3 ఆటోలను* పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రెండు బెల్ట్ షాపులపై కేసులు నమోదు చేసి, 18.65 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల తనిఖీ కోసం సిద్ధిపేట నుండి ప్రత్యేకంగా తీసుకొచ్చిన స్నిఫర్ డాగ్ (డాగ్ స్క్వాడ్)** సేవలను వినియోగించారూ. తనిఖీల అనంతరం స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్చరికలతో పాటు పలు భద్రతా సూచనలు చేశారు. యువత గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. గంజాయి విక్రయించినా, తాగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏ చిన్న ప్రమాదం లేదా అనుమానం వచ్చినా వెంటనే 'డయల్ 100' ను సంప్రదించాలి అన్నారు. వాహనదారులు వాహన పత్రాలు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. అపరిచితులకు, ఆధారాలు లేని వారికి ఇల్లు అద్దెకు ఇవ్వవద్దు. సరైన ఐడెంటిటీ కార్డులు (ఆధార్ మొదలైనవి) పరిశీలించిన తర్వాతే ఇల్లు ఇవ్వాలి అన్నారు. సిద్ధిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర, సిద్ధిపేట సురక్ష నేత్ర, షీ సేఫ్ వంటి సేవల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి తో పాటు సిద్ధిపేట Iటౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, IIటౌన్ ఇన్స్పెక్టర్ మురళి, సిద్ధిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, దుబ్బాక సీఐ రాజేష్, 14 మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, మరియు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన




కాకతీయ హై స్కూల్‌లో మాక్ ఎలక్షన్

**మంథని,**

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించి, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మంథనిలోని కాకతీయ హై స్కూల్‌లో శనివారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. నామినేషన్లు, ప్రచారం, రహస్య ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి ఎన్నికల ప్రక్రియను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు.ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా బి. కౌశిక్, హెడ్ గర్ల్‌గా విశ్వశ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా ఓంకార్, డిప్యూటీ హెడ్ బాయ్‌గా శ్రీ నాగచైతన్య, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా అంజలి ప్రియ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక కార్యకర్త కనుకుంట్ల స్వామి ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంథనిలో సురభి నాటక సంస్థ లోగో ఆవిష్కరణ



**మంథని, ఆగస్టు 1 వుదయం ప్రతినిధి**

140 సంవత్సరాల ప్రాచీన నాటక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన సురభి కుటుంబం నుంచి ఏర్పడిన మరో సంచార నాటక సంస్థ "శ్రీ లక్ష్మీ నారసింహ సాయి వేంకటేశ్వర నాట్యమండలి" లోగోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలుగు నాటక రంగానికి సురభి కుటుంబం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేవీఎల్ఎన్ హరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయేందర్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంచంద్రరావు, సంస్థ వ్యవస్థాపకుడు సురభి వెంకటేష్ ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ డీజీఎం లక్ష్మీనారాయణ, వంగ రాజసమ్మయ్య, కొండ సమ్మన్నతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# ధర్మపురి అంగన్వాడీ కేంద్రంలో బోనాల వేడుకలు తల్లిపాల వారోత్సవాలు



**ధర్మపురి, ఆగస్ట్01(వుదయం ప్రతినిధి):**

తల్లిపాల వారోత్సవాలు,ఆషాడ బోనాల పండుగను ధర్మపురి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఏసీడీపీఓ మౌనిక మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యానికి, ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామ రక్ష అని గర్భిణులు, తల్లిదండ్రులకు వివరించారు. అనంత రం పిల్లలకు తెలంగాణ సంస్కృతిని తెలియజేస్తూ నిర్వహించిన బోనాల వేడుకలు అలరించాయి.ఈ కార్యక్ర మంలో సూపర్వై జర్ స్వప్న,అంగ న్వాడీ టీచర్లు, ఆయాలు,చిన్నారు లు,తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలి



108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన మేనేజర్ కుమార స్వామి

**ధర్మారం, ఆగస్టు 01: (వుదయం ప్రతినిధి)**

ఆపదలో ఉన్న క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలని పెద్దపల్లి 108 జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని ఔషధాలను, వైద్య పరికరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో అందుతున్న 108 సేవలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర సంజీవిని 108 అంబులెన్స్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఈఎంటి ఆరె సతీష్, పైలట్ మారం రమేష్‌లు ఉన్నారు.